ఆంధ్ర మహిళ

సంపుటి 13 :: డిశంబర్ '57 :: సంచిక 12

వ్యవస్థాపకురాలు :
శ్రీమతి దుర్గాబాయ్ దేశ్ ముఖ్
సంపాదకురాలు :
శ్రీమతి కె. లక్ష్మీరఘురామ్
ముద్రణ :
ఆంధ్ర మహిళా ప్రెస్

విజ్ఞప్తి

ఇటీవల నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో వరదల వల్ల అపారనష్టము సంభవించిన సంగతి అందరకు తెలిసిన విషయమే.

ఆహార పదార్థాలూ, నివాసాలూ పోగొట్టుకొని, అష్ట కష్టాలు పడుతున్న జనుల సహాయార్థం సూళూరు పేటలో రామకృష్ణామఠం వారిచేత ఒక శిబిరము ఏర్పాటు కావింప బడినది.

ధనముగాని, బట్టలుగాని, తిండిగింజలు గాని, స్త్రీ శిశువుల సహాయార్థం విరాళములను రామకృష్ణామఠం మానేజరు మైలాపూరు మద్రాసుకు పంపవలసినదని ప్రజానీకమును కోరుచున్నాము.

స్వామి కైలాసానంద.

అధ్యక్షుడు

రామకృష్ణమఠం. మద్రాసు 4.

విషయసూచిక

ఈ సంచికలో పుటలు తగ్గించ బడినవి. 1958 జనవరి ఆంధ్ర మహిళ పదునాల్గవ సంచికగా చాలా ఎక్కువ పుటలతో ప్రచురించ బడునని విన్నవించు చున్నాము—సం.

ఆంధ్రమహిళ

సంపుటి 13 :: డిశంబర్ '57 :: సంచిక 12

ఉత్సవములు

కన్నుల పండువుగా, వీనుల విందుగా విశ్వ విద్యాలయము యువజనోత్సవాలు ఢిల్లీలో జరిగినవి. వివిధ విశ్వవిద్యాలయముల విద్యార్థులు, విద్యార్థినులు సుమారు పదునారు వందలమంది పాల్గొన్నారు. ఈ ఉత్సవములు ఆరభించి నాల్గు సంవత్సరములైనది. అయేటి కాయేడు ఈ ఉత్సవముల ఏర్పాటులు బాగుగా ఉన్నవని విద్యార్థులు తెలుపుచున్నారు.

మన ఆంధ్ర, వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయముల నుండి సుమారు నూరుమంది విద్యార్థులు ఈ ఉత్సవములలో పాల్గొన్నారు అందు సుమారు నలుబదిమంది విద్యార్థినులు. ఈసారి తెలుగు విద్యార్థులు పన్నెండు బహుమతుల నందుకున్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయము వారివి ఆరు, ఉస్మానియా నాల్గు, వేంకటేశ్వర రెండు బహుమతులు సంపాదించు కున్నారు. వీరి కందరికీ మా అభినందనములు. పన్నెండు బహుమతులలో ఏడింటిని విద్యార్థినులు సంపాదించారు వీరికీ మా ప్రత్యేక అభినందనలు.

వీరిలో చిత్రకళకు, చేతిపనులకు, సంగీతము, నృత్యములకు మన విద్యార్థినులు బహుమతులందుకొనుట ఆంధ్ర మహిళాలోకము గమనించ వలసియున్నది. మన అమ్మాయిలు కళలలో ప్రశంస నీయముగా యుండుట ఏతల్లిహర్షించదు? సంగీతమును నాట్యమును ఆంధ్రులుపలనో ఇటీవలఅంతగా ప్రోత్సహించుటలేదు ప్రోత్సాహము లేక కళలు అభివృద్ధినందుట లేదు. ఈ ఉత్సవములలో మన విద్యార్థినులు పొందిన బహుమతులు ముందు ముందు మన బిడ్డలకు లలిత కళలలో బాగా ప్రవేశము గలుగునట్లు కృషిచేయించుటకు ప్రోత్సాహమివ్వగలవని మేమాశించుచున్నాము.

నాల్గు సంవత్సరముల నుండి ఈ ఉత్సవములు ఢిల్లీలోనే జరుగుచున్నవి. దక్షిణాది విద్యార్థులు ఈ ఉత్సవములు అప్పుడప్పుడు దక్షిణ దేశములో జరిపినచో బాగుండునని అభిప్రాయ పడుతున్నారు. ప్రతి సంవత్సరము ఈ ఉత్సవములు ఒక్కొక్క విశ్వవిద్యాలయములో జరిపిన యుక్తమని మే మభిప్రాయ పడుచున్నాము. విద్యార్థి సంఘములు వారివారి విశ్వవిద్యాలయాధికారుల ద్వారా అట్టి ఏర్పాటుకు కృషి చేయగలరని ఆశించు చున్నాము.

ఉపదేశం ★

కుమారి సిద్ధాబత్తుల సరోజ

ఆ వూళ్లో రామనాథం గార్కి ఇల్లు దొరకడం బ్రహ్మాండమైనంత సంతోషం అయింది. తాసిల్దారుగా ఆయనకున్న పలుకుబడిని ఉపయోగించి, ఆ పలుకుబడికి రెండువందల రూపాయిలు కలిపి కామాక్షమ్మకి ఇచ్చేటప్పటికి, ఆమె తన మేడలో పెద్దవాటా ఆయనకి అద్దెకిచ్చింది.

ఇంకా కొత్త ఇంట్లో ప్రవేశించడానికి నాలుగు రోజుల వ్యవధి వుందనగా సిద్ధాంతిగారు తాసిల్దారు గారింటికి వచ్చాడు.

"రేపు ఒకటవ తేదీకి కామాక్షమ్మ గారింట్లోకి మారుతున్నామండి. ఇన్నాళ్లకి మాకు ఓ శుభ్రమైన ఇల్లు దొరికింది, ఇంక ఈపాడు ఇంట్లో వుండనవసరం లేదు" అంటూ తన సంతోషాన్ని వెల్లడించింది తాసిల్దారుగారి భార్య లక్ష్మీకాంతమ్మ.

"ఏమిటీ! కామాక్షమ్మగారింటికి మారుతున్నారా? చూడమ్మా మీకు నేను చెప్పకూడదు కాని, ఆ ఇల్లు మంచిది కాదు. మరో ఇల్లు చూచుకోండి. ఈ విషయంలో మీకు కష్టం కల్గించానని ఏమీ అనుకోకండి" అని ఉపదేశించాడు సిద్ధాంతి.

"అయ్యో, అలాంటి ఇంట్లోకి ఎలా వెడతామండి. ఇదేం ఖర్మ. ఇంక ఇల్లే దొరక్కపోతుందా. ఇంటి యజమానురాలు సవ్యమైనది కాకపోతే అసలు వుండలేము. ఆయనరాగానే చెప్తానులెండి" అంది కాంతమ్మ.

"వస్తానమ్మా, ఇంకా కూరలు కొనుక్కోవాలి" అంటూ వెళ్ళిపోయాడు సిద్ధాంతి.

"ఏమండీ, ఆ ఇల్లు మంచిది కాదటగా ?" అంది కాంతమ్మ భర్తకి తమలపాకులు తెస్తూ.

"ఎవరన్నారే ఇల్లు మంచిది కాదని" కొంచం చిరాకు పడ్డాడు.

"ఎవరనడం ఏమిటండీ ? సిద్ధాంతిగారే అన్నారు" అంది ఆకులుకి సున్నం రాస్తూ.

"అన్నాడూ. ఆయనొహడు నా ప్రాణానికి. ఏదీ మంచిది కాదంటాడు ఆమధ్య ఓ బంగళా చూస్తే, ద్వారబంధం దక్షిణ మొహంగా వుంది పనికి రా [illegible] ఇల్లు మంచిది కాదన్నాడు. ఏమైనాసరే ఈ ఇంట్లోకి మారవలసిందే" అన్నాడు కోపంగా భర్త.

"అలా అంటే ఎలాగండి. ఇల్లు మంచిది కాకపోతే మనకేగా నష్టం. మనం అంటే సిద్ధాంతిగార్కి ఇష్టం లేక చెప్పారంటారా ? అసలే పెద్ద కోడలు కడుపుతో వుంది. తరువాత ఏమైనా బాధపడేది మనం. మరో ఇల్లు చూసుకుందాం లెండి" అంది ఆకులు మడత పెట్టి అందులో వక్కపొడి వేస్తూ.

"చూడు లక్ష్మి ! సిద్ధాంతి ఆయన నోటికొచ్చినట్లు చెప్తాడు. ఈ ఇల్లు వదులుకుంటే మనకి ఈ వూళ్లో ఇంక ఇలాంటి ఇల్లు దొరకదు. పైగా ఈ సిద్ధాంతికి ఏదీ సరిగ్గా రాదు. నా మాట విను. ఆ ఇంట్లో చేరాక, ఆ ప్లీడర్ గారు ఆరువేలు బ్యాంకులో వేశాట్ట" అన్నాడు భార్యని వప్పిద్దామని.

"ఎంత మాటన్నారండి సిద్ధాంతిగార్ని. ఆయన ఎన్ని పెళ్లిళ్లకి ముహూర్తాలు పెట్టాడండి. ఆయనకి అప్పుడప్పుడు దేవుడుకూడ ప్రత్యక్షమవుతూ వుంటాడట. నిజంగా ఆయన్ని ఇక్కడికి దేవుడే పంపించాడు. లేకపోతే మనం ఆ ఇంట్లో చేరడం, ఏదో ఓ కీడు సంభవించడం జరిగేవి. మీరు ఎన్ని చెప్పండి, ఇంత సంసారంతో నే ఆ ఇంట్లోకి రాను" అంటూ మడత పెట్టిన చిలకలు ఆయన నోటికందించింది.

"నువ్వు చెప్పినట్లే కానీవే. మరో ఇల్లు చూస్తాలే. ఇంత మాత్రందానికే మనకి మనస్పర్ధలు ఎందుకే పిచ్చి పిల్లా" అన్నాడు ఆమెకేసి చిలిపిగా చూస్తూ.

"ఇంకా పిల్లా ఏమిటండి, మొన్న పోలాల అమావాస్యకి నాకు ఏభయి సంవత్సరాలు నిండాయి" అంది కాస్త సరసంగా కాంతమ్మ.

సరిగ్గా ఒకటవ తేదీకే కామాక్షమ్మ ఇంట్లో సిద్ధాంతి గారు, ఆయన కుటుంబం వచ్చి కాపురం పెట్టారు, ఈ విషయం తాసిల్ దారుగార్కి తెలిసి బిక్క మొఖం పెట్టుకొని, ఆమెపై కోపం జోడించి "ఇప్పటికైనా సిద్ధాంతి అంటే ఎవరో తెలుసుకో" అని భార్యకి ఉపదేశించాడు. ఉపదేశం అర్ధమైనట్లు తల వూపింది డూ. డూ బసవన్న లాగా. ★

ఆంధ్ర మహిళా సభ దసరా ఉత్సవాలకు విరాళాలు

	రు.	న. పై.
శ్రీమతి శివలెంక కామాక్షమ్మ	150	0
,, గోగినేని సరోజనీ దేవి	116	0
,, చిర్ల బాలామణి	100	0
శ్రీమతి ఎస్. ఎస్. జయరామన్	100	0
రాజ్యలక్ష్మి ఇందిరాదేవి	50	0
ఒకరు	40	0
శ్రీమతులు కె. లక్ష్మీరఘురామ్, వై. భవానీదేవి, ముత్యాల రాణి (ఒక్కొక్కరు రు. 30)	90	0
శ్రీమతులు జి. డి. సుందరం, ఎ. జయమ్మ, వి. లక్ష్మీపార్వతి, తూములూరి కమలమ్మ, అనుమోలు లక్ష్మీబాయమ్మ, పంచాగ్నుల వెంకటసుబ్బమ్మ, శ్రీ పార్థసారధి నాయుడు (ఒక్కొక్కరు రు. 25)	175	0
మిసస్ చంద్రన్, శ్రీమతులు పరిమి లక్ష్మి, బి. కృష్ణవేణి, వి. కమలమ్మ, ఎమ్. సరోజనీ దేవి, ఎ. లక్ష్మమ్మ, సి. బి. విశాలాక్షి, జె. జగన్నాథమ్మ. (ఒక్కొక్కరు రు. 20)	160	0
శ్రీమతులు కె. రుక్మిణమ్మ, కొంగర సేషు, (ఒక్కొక్కరు రు. 15)	30	0
శ్రీమతి ఎ. పుష్పమ్మ	11	0
శ్రీమతులు ఎస్. బి. విశాలాక్షి, శ్యామలాదేవి పాత్రో, కమలా రామస్వామి పుష్పవతి చౌదరి, పి. శకుంతలమ్మ, శ్రీ ఎం. ఏ. కృష్ణమాచారి, శ్రీ నాగరత్న మొదలియారు, శ్రీమతులు రామమోహిన్, దోర్బల కనక దుర్గమ్మ, శంకు సరోజని, ఎ. ఇందిరా దేవి, కె. దుర్గమాంబ, కమలా వీర రాఘవన్, సుశీల అండ్ సుందరీ సంబంధమ్, బులుసు రాజేశ్వరి, సావిత్రీ కైవార్, వై. సీతా నాయుడమ్మ. పి. సంపూర్ణమ్మ, కమలా కేశవరావు, టి. జి. హైమావతి, పి. అన్నపూర్ణమ్మ, వి. అనసూయ, జె. కామేశ్వరమ్మ, కే. రుక్మిణమ్మ, శ్రీ కోధారీ, డా॥ ఎం. పవనాబాయ్, డా॥ కె. ఆర్. అంబుజ, డా॥ లలితా చెంచయ్య, శ్రీమతులు జ్యోతి వెంకటాచలం, దుర్గాబాజీ, డి.ఎల్. నాంచారమ్మ, ఎ. పర్వతవర్ధని, పతులం ఆండాలమ్మ, ఆర్. సుల్తానా, (ఒక్కొక్కరు రు. 10)	340	0

డా॥ లక్ష్మి, శ్రీమతులు పర్వతవర్ధనమ్మ, సరోజనీ పి. రావు, శ్రీ ఎస్.
జె. నాయుడు, శ్రీనివాసన్, శ్రీమతులు ఎన్. ఎస్. హేమవతి, ఎం. వరలక్ష్మమ్మ,
రామలక్ష్మి ఆరుద్ర, ఎస్. శకుంతల, మాలతీగుప్త, భారతిబహదూరు,
పరంజిత్ కార్, సీతారత్నం, బి. శకుంతలమ్మ, శ్రీ రెట్టిగంటి సూర్య
నారాయణమూర్తి, వూరా శ్రీదేవమ్మ, శ్రీమతులు విమలాగుప్త, డి. సూర్యకుమారి, పి. వత్సల,
శ్రీ యమ్. ఎ. కె. చారి, మిస్ సి. పి. జానకి, కె. సుందరి, శ్రీమతులు బి.
క్రిష్ణవేణమ్మ, లలిత రాజామణి, జె. వెంకూబాయమ్మ, పాలగుమ్మి
సత్యానందం, డి. స్వర్ణమ్మ, చిలంకూరి వెంకూబాయమ్మ, మిస్ పి. ఎన్.
శారద, వి. రాజ్యలక్ష్మి, ఆర్. కమలాబాయి, జి. భారతి,
శ్రీమతులు పాటిబండ సుందరమ్మ, ఎస్. ఆనందలక్ష్మి, కె. రంగనాయకమ్మ, జి. లక్ష్మి
కాంతమ్మ, మిస్ టి. ఆర్. రంగలక్ష్మి కె. కమల, కృష్ణకుమారి, వి. సుభద్ర,
ఎం. లక్ష్మీబాయి, శ్రీమతులు డి. రుక్మిణి, డి. వరలక్ష్మమ్మ, మిస్ ఆర్. వరలక్ష్మి,
ఆర్. జానకి, జయదేవీ జేవిడ్, ఎ. రాజలక్ష్మి, ఎ. చిలకమ్మ, ఏమీడి సౌజా, ఆర్. మాలతి,
సి. సుజాత, సి. రాధా, సి. ప్రేమా, (ఒక్కొక్కరు రు. 5) 265 0

శ్రీమతులు సి. వి. చంద్రమ్మ, ఎస్. రంగమణి, సుందరీ శంకరం,
యిందిర, టి. ప్రమీల, ఆర్. అనురాధ, టి. సుశీల, ఆర్. సరోజ,
కె. త్రిపురవాణి, ఎ. కమల, కె. యమ్. లీల, ఆర్. జగదాబాయి,
ఎం. జయలక్ష్మి, ఇ. సుందరమ్మ, కె. భాగీరథి, శ్రీ కె. వెంకటరావు,
శ్రీమతులు నాగశిరోమణి, హెచ్. రాజీబాయి, హేమ, పి. కమల,
పద్మలోచన, ఎన్. వెంకటరమణమ్మ, టి. సి. హైమావతి, తోలేటి కామేశ్వరి,
కె. తంగం, చంద్రకళ, దువ్వూరి మహాలక్ష్మి, ఎ. సుందరమ్మ, జి. తిమ్మాబాయి,
కల్పకం, శ్రీ పి. రామలింగం, డి. వి. రత్నం, (ఒక్కొక్కరు రు. 3) 96 0

కుమారికలు ఎ. నాగేశ్వరి. జి. ఎస్. లక్ష్మి, భానూ జాగిర్‌దార్, కమల్ జాగిర్‌దార్,
పి. బాల, ఎం. భానుమతి, కె. వి. వసంత, జె. లలిత, ఎం. అనసూయ, ఆర్. నారాయణి,
ఆర్. రేణుక, కుసుమకుమారి, వై. సుగుణ, పి. సీతాలక్ష్మి, ఎం. గుణవతి, జి. రత్నమాల,
వై. రమణమ్మ, జి ఎస్. మీనాక్షి, కె. శాంత, ఎస్. సతీశ్వరి, ఎస్. కౌసల్య, డా॥
భామరాజగోపాల్, లక్ష్మమ్మ, శ్రీమతులు వి. రంగ, ఎ. వరలక్ష్మి, వరదప్పనాయుడు,
వనజాక్షి, హెచ్.ఎల్. ప్రసాద్, కుమారికలు వి. రామమ్మ, ఎల్. లలిత, ఎ. విమలావతి,
బి. సత్యవతి, ఎస్. అనసూయ, కె. లక్ష్మి, ఎ. సరస్వతి, జె. జానకి, ఎస్. లక్ష్మి ప్రమీల,
జె. సరస్వతి, ఎ. సరస్వతి, లక్ష్మికుట్టి, కె. పొన్నమ్మ, బి. జ్యోతి, పి సుబ్బరావమ్మ,
వి. శ్రీమతి, పి. ఆర్. లలిత, కె. సరోజ, కె. ఉదయలక్ష్మి, ఆర్. ఎం. శశికళ, జి. లలిత,
సి. నాంచారి, కె. ఎం. ప్రేమ, కె. ఎం. నిర్మల, కె. ఎం. సుభాషిణి, జె. శరత్‌కుమారి,
పి. రత్నకుమారి. కె. ధనలక్ష్మి, కె. శారద, జి. సావిత్రి, వై. జి. సుధ,
శ్రీమతి మీనాక్షి, డి. వి. సునందిని, అశ్వనీకుమారి, పాతూరి కల్పగం, టి. కృష్ణవేణి,
బి. సరస్వతీ దేవి, జె. పద్మావతి, కె. శారదాంబ, పి. వత్సల, జి. కృష్ణవేణి, పి:బి. మణి,
వి. సరోజిని, డి. పద్మావతి, చాదరి, చంద్ర, లూసీ, జ్ఞానేశ్వరి.
(ఒక్కొక్కరు రు. 2) 154 0

శ్రీమతులు ఎన్. విమల, జి. వరలక్ష్మి, బి. గౌరి, ఎ. భాస్కరమ్మ, ఎం. కె. ఎల్. కాంతం,
ఎ. సరస్వతి, సి. హెచ్. పార్వతి, టి. సి. కృష్ణవేణి, గిరిజారాణి, ఆర్. సరోజని,
వి. సుందరి, పి. వి. లక్ష్మి, వి. ఎం. లక్ష్మి, శకుంతల, ఆర్. ఉష. ఎస్. విమల, ఎం. రమా,
ఎ. సి. మాలతి, ఆర్. బి. నిర్మల. ఎం. శోభ. కె. ఆశా, జ్యోత్స్న, జి. రాజహంస,
వి. కనకదుర్గ, ఆర్. కమల, ఆర్. సరోజ, కె. ఎల్. రంగనాయకి, కృష్ణాబాయ్, ఆర్.
సరస్వతి, చంద్రజోషి, ఆర్. ధనలక్ష్మి, ఎస్. కల్పగం, పి. మాలతి, కాంతీమతి,

ఆర్. గంగాదేవి; మిసెస్ సుశీల, శ్రీమతులు డి. అనసూయ, ఆర్. పద్మ, ఎం. సీత, సబిత, అరుణ, మంగళం, ఆషా, సుకన్య, వేణుబాయ్, శ్రీ ఆర్. ఎస్. శర్మ, ఎల్. కన్నన్, రంగభాష్యం, శివశంకరరావు, పెరుమాళ్, తణికాచలం, కృష్ణన్, మణి. (ఒక్కొక్కరు రు. 1)	53	0
శ్రీమతులు హంసవల్లి, ఎస్. శ్యామల, ఎస్. ఎం. మీనా, ఎస్. సరోజినీ దేవి, ఎస్. పి. సరస్వతి, ఎన్. భాగ్యలక్ష్మి, వి. పాప, పి. పార్వతి, వి. రాజ్యలక్ష్మి, ఎన్. సావిత్రి, ఎం. పార్వతి, కె. సరోజిని, వల్లి, విశాలం అండ్ ఎస్. ఈశ్వరి. ఎం. సావిత్రి, వి. రత్నావతి, ఆర్. మార్టిన్; ఎ. మంగళ. (ఒక్కొక్కరు రు. 0-8-0)	9	50
శ్రీమతి శాంత.	0	25
మొత్తం.	1939	75

దసరా ఖర్చులు

తపాలా	20	0
రాకపోకలు	293	94
డ్రైవర్లకు, పనివాళ్ళకు భత్యాలు	50	0
ప్రదర్శనల ఖర్చులు	557	12
పూజ ఖర్చులు	92	68
వినోదములు	337	32
ఫలహారములు కాఫీ	108	62
బహుమతులు	286	7
పనివాళ్ళకు ఈనాములు	44	0
ఫొటోగ్రాఫులకు అడ్వాన్సులు	100	0
అచ్చు ఖర్చులు	37	0
నిల్వ	13	0
	1939	75

కొత్తగా ఎన్నుకోబడిన శాశ్వత సభ్యురాండ్రు

శ్రీమతులు రెట్టిగంటితిమ్మాబాయి, చిర్ల పుష్పవేణి, చిర్ల కమల, ఎ. శ్యామలాదేవి పాత్రో, అవసరాల అనసూయాదేవి, అనుమోలు లక్ష్మీబాయి, మోచర్ల రామాయమ్మ, యార్లగడ్డ రాజమ్మ, దిగవల్లి లీలాభ్రమరమ్మ, డి. స్వర్ణకుమారిదేవి, జ్యోతి వెంకటాచలం, తంగిరాల విశాలాక్షమ్మ, కె. దుర్గమాంబ, నేతి చంద్రమతి.

మహిళా సమాజాలు

ఆత్కూరు- గన్నవరం స్త్రీ సమాజం

ది. 1-11-57 న. ఆత్కూరు, 'గన్నవరం స్త్రీ సమాజ వికాస కేంద్రము, ఆత్కూరు ప్రధాన కార్యాలయములో ఉదయము 8-30 గంటలకు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ మహోత్సవము జరుప బడెను.

ది 14 11-57 న ఆత్కూరు, ప్రధాన కార్యాలయములో ఉదయం 8 30 గంటలకు నెహ్రూ జన్మ దినోత్సవము జరుప బడెను.

సాయంకాలము 4 గంటలకు అంతర్జాతీయ సంక్షేమ వార దినోత్సవము జరిగినది.

హరిపురం

సోషల్ వెల్ ఫేరు కేంద్రములగు శ్రీహరిపురము పెదముషిడివాడగ్రామములలో నెహ్రూజన్మదినోత్సవ ములు అత్యంత ఉత్సాహవంతముగా జరుప బడెను.

శ్రీ కె. ఇ. వర్మగారు ఆ గ్రామములో సంఘ సంక్షేమ కేంద్రముసకై రూ 1000 లు విలువగల చక్కని స్థలమును బహూకరించిరి.

పెద ముషిడి వాడ కేంద్రము

ఇచ్చట కూడ నెహ్రూ జన్మదినోత్సవము మిక్కిలి వైభవోపేతముగా జరుప బడెను.

చోడవరం

ఇచ్చట ఇటీవల స్థాపింప బడిన శ్రీ కామేశ్వరీ మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి భవనములో పండిట్ నెహ్రూగారి జన్మదినోత్సవము విజయవంతముగా జరుప బడెను.

సంగంజాగర్లమూడి మహిళా సమాజం

సంగంజాగర్లమూడి మహిళా సమాజము తరఫున ఈ నెల నవంబరు 14 వ తేదీ "బాలల దినోత్సవము జరుప బడినది"

హనుమాయమ్మగారు, మాగంటి లక్ష్మీతులశిగారు. నెహ్రూజీ జీవితమును గురించి, ఆయన జన్మదినోత్స వము బాలల దినోత్సవముగా జరుగుటకు ఆయనకు బాలలందుండే అవ్యాజమైన ప్రేమను గురించి, అందు చేతనే ఈ కార్యక్రమం అంతర్జాతీయ బాలలందరూ జరుపుకొనుచున్నారని చెప్పిరి.

ఏలూరు బాలానంద తృతీయ వార్షికోత్సవము

ఏలూరు, నవంబరు 14 నెహ్రూ చాచా 69 వ జన్మదినోత్సవము, ప్రపంచ బాలల దినోత్సవ సందర్భ మును పురస్కరించుకుని తమ తృతీయ వార్షికోత్సవ మును ఆనందోత్సాములతో అతి వైభవముగ వేడు కలుజరుపుకున్నారు. ఈ ఉత్సవములో పట్టణ బాల బాలికలు, పెద్దలు, మహిళలు వేల సంఖ్యలో పాల్గొ న్నారు.

బాలల శ్రేయోభివృద్ధి పట్ల, చాచానెహ్రూ ప్రత్యేక శ్రద్ధా సక్తులు చూపుతున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ఆయురారోగ్యముల కొరకు భగవంతుని ప్రార్థిస్తూ ఉపన్యసించారు.

నౌపడా- శ్రీకాకుళం జిల్లా

నౌపడా గ్రామసాంఘిక సంక్షేమ కేంద్ర సంఘం ఆధ్వర్యమున నవంబరు 14 న స్త్రీలు, బాలికలు స్థాని కోన్నత పాఠశాల విద్యార్థులు సి బి. ఎమ్. పాఠశాల విద్యార్థులు, ప్రపంచ బాలల దినోత్సవముగా నెహ్రూజీ వర్ధంతి అత్యుత్సాహంగా జరిపారు.

కణితి

నవంబరు 16 వ తేదీని ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన 21 మంది పోస్టుగ్రాడ్యుయేటు విద్యార్థినీ విద్యార్థులు కణితి సమాజవికాస కేంద్రములో 24 గంటల పాటు వివిధ కార్యక్రమములలో పాల్గొంటూ గ్రామీణమైన ఆటలు, భజనలు ఊరేగింపులు మున్నగు వానిలో పాల్గొని గ్రామీణులకు అత్యంతోత్సాహం కలుగజేసిరి.



శ్రీమతి కె. లక్ష్మీరఘురామ్

ఓషధీదధి

ఈ మధ్య సంస్కృతము మోజు చాలమందికి తగిలింది. నాక్కూడా అ వ్యాధి సోకుతుందేమోనని భయపడ్డాను గాని అదృష్టవశాత్తు శీతజ్వరము వలె ఏదోస్వల్పములోనే తప్పుకుంది. అట్టేబాధ పెట్టలేదు. తీవ్రంగా గనుక తగిలినట్లయితే మా చిన్నప్పటి సంస్కృత పండితుడి వలే ముక్కుతో మొరబెట్టుకోవలసి వచ్చేది. మనకు బిడాలమంటే ఏమిటని అడిగితే మార్జాలమని చెప్పే పండితుని మాటలువిని నిర్ఘాంతపోయే భాషాజ్ఞానము మనదైనప్పుడు ఈ సంస్కృత పదజాలము చాలా గొడవగావుంది. ఏదో నిఘంటువు సహాయముతో దధి అంటే పెరుగు అనితెలుసుకోగలిగాను. ఈ శ్రమంతాపడి తెలుసుకున్న తరువాత తద్దినాలుపెట్టించే మాపురోహితుని దధి, దహి. అఘోరింతలు జ్ఞాపకమునకు వచ్చినవి. ఇంతకీ నేనిప్పుడసలు చెప్పదలుచుకుంది సంస్కృతము గొడవగురించి మాత్రముకాదు. చెప్పుదామనుకున్నది పెరుగు విషయము.

అసలు వస్తుతా నేను భోజన ప్రియురాలిని. వేడి వేడి పొగలు గ్రక్కే అన్నము, కమ్మని అప్పుడే వెన్నగాచిన నెయ్యి, ఆవకాయ. పప్పు, చిక్కటి పులుసు, వంకాయ వేపుడు, మీగడపెరుగు, వేసుకొని అ
సావకాశముగా ఓ 'కవిలె' 'పాను' వేసుకుంటే
ఆనందము అనుభవించాలిసిందేగాని చెప్పనలవికా
చివరికి శ్రీనాథుడంతటివాడికికూడా గేదె గడ్డపెరు
బాగుంటుందనే అన్నాడుకాని వివరంగా దాని
వర్ణించ లేకపోయాడు. శ్రీనాథుడి వర్ణనకు
సవరణచేసినేనుచెప్పేదేమిటంటే "ప్రత్తిగింజలు మే
గమిడిబర్రె గడ్డ పెరుగు" చాలా రుచిఅని. తిం
అట్లాంటి పెరుగే తినాలి, లేకపోతే ఇన్ని పంపునీ
పోసి కవ్వముతోగిలగొట్టి నిమ్మకాయ మజ్జిగనీళ్ళు
త్రాగాలి.

కాని నేనీ వుద్దేశాలలో వుండగనే ఈ "ఓషధీద
ఆగమన వర్తమానము వచ్చింది. బహుశా మీరు
వార్త వినే వుంటారు. ఏకారణము వల్లనైనా మీ
విశేషవార్త తెలియకుంటే సంగతి ఇదీ—

భారత శాస్త్ర విజ్ఞాన పరిషత్తువారు పరిశోధన
చేసి ఓషధీదధిని తయారు చేసినట్లు లోకసభలో
టితమైనది. ఈపరిశోధనలను సాగించడానికిపరిష
కేరళలో ఒక జీడిపప్పు కంపెనీ వారే తయారు
ఇచ్చారట.

అంటే ఈ దధికి జీడిపప్పుకు ఏదో విధమైన అవినా భావసంబంధముండి ఉండాలి. అదిగాక మన మందరము వుప్మాలో, పరమాన్నములో జీడిపప్పు వెలికి ఏరుకుని తినేవాళ్ళమే గనుక ఈ జీడిపప్పు చుట్టము దధి మనకు రుచిగానే ఉంటుందని తోస్తుంది.

ఇది మామూలు పెరుగులాగే వుంటుందా అన్న ప్రశ్నకు లోక సభలో మంత్రి సత్తముడు ఇలా జవాబు చెప్పారట— "మన దేశంలో ఈ పరిశోధన జరిగి ఇది తయారైంది. కాబట్టి బాగానే ఉంటుందని అనుకుంటున్నాను. ధర కూడా సరసంగానేవుంటుంది. మామూలు పెరుగుకన్న తక్కువ. పిండిపెరుగుకన్న ఎక్కువ ధర పలుకుతుంది."

నాకు మంత్రిగారి మాటలు బాగా నచ్చాయి. ఆయనతో పూర్తిగా నేను అంగీకరిస్తున్నాను. మన దేశములోతయారైనవస్తువు ఆయనఅన్నట్టు బాగుండకుండా ఎట్లా వుంటుంది? మన దేశములో తయారైన వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు, తంత్రాలు, యంత్రాలు అన్నీ బాగున్నట్లే అదీ తప్పకుండా బాగుండివుండాలి. ఇహ రెండోపాయింటు. మాకు మరీ నచ్చిన విషయము. సంపాదనను ఖర్చులతో సమతూనికయందు నిల్పలేక సతమతమౌతున్న ఏ గృహిణి సరసంగా పెరుగు దొరుకుతుందంటే సంతసించకుండా వూరుకోగలదు? పైగా మంది ఎక్కువైతే మజ్జిగ పల్చబడవలసిన ఇబ్బంది వుండదు. కాబట్టి గృహిణులకు ఇదొక శుభవార్త. బహుశా ఇది మనకు దీపావళి కానుక!

శ్రీనాథుఁడు

శ్రీమతి దాసరి శారద, బి, ఎ.,

శ్రీనాథుఁడు సంస్కృతాంధ్రములందు గొప్ప విద్వాంసుడు.

'పాకనాటింటివాడవు బ్రాహ్మణుడవు' అని చెప్పుకొని యుండుటచే ఇతడు పాకనాటి నియోగి బ్రాహ్మణుడు.

ఇతడు ఆంధ్రదేశమంతయు చుట్టబెట్టినాడు. ఇతడు చూడని ఊరులేదు- ఇతడు వర్ణింపని వర్ణనలేదు ఇతడు పద్యము చెప్పని జాతిలేదు— ఆచారము వేదు. అన్నిటిని స్పృశించి వదలినాడు. ఇతడు మత్తేభము వలె శత్రువులను యెదుర్కొని సభలలో వాదించి వారిని ఓడించి వారి గౌరవములను ఊడదీయించినాడు. అందరూ యింటికడ కూర్చుండి నెమ్మదిగ ఆ యా గ్రంథముల జూచుచు కావ్యములు వ్రాసేవారేగాని సభలలో ప్రతివాదుల యెదిరించినవారు లేరు. ప్రతివాదుల నెదిరింపవలయునన్న ప్రతి శాస్త్రము, ప్రతి శ్లోకము, ప్రతి విషయము ప్రతి సూత్రమూ నోటికి వచ్చియుండవలయును. ఎంతవానికిని అన్నియు నోటికి వచ్చియుండవు. ఇతనికి అన్నియు నోటికి వచ్చును. లేనిచో,

"పగులఁగొట్టించి తువ్వట వివాదప్రౌఢి
గౌడ డిండిమ భట్టు కంచుఢక్క"

అని చెప్పుకొన్నాడు. ఈ డిండిముని జయించుట సామాన్యమైనపనికాదు. వ్యాకరణమునందు, తర్కమునందు, సంస్కృతమునందు, ఆంధ్రమునందు, కవిత్వమునందు, సాహిత్యమునందు— దేనిలో బడిచే దానిలో సర్వంకషమైన ప్రజ్ఞ ఉండవలెను.

రాజమహేంద్రవరము వెళ్ళినప్పుడు తార్కికులు ఇతనిని ఎగతాళి చేయగా —

"బోధమల్పంబు, గర్వమభ్యున్నతంబు
శాంతి నిష్పచ్చరంబు, మచ్చరము ఘనము
కూప మండూకములు పోలెకొంచమెఱిగి
పండితమ్మన్యులైన వైతండికులకు."

అని ఈ విధముగ రాజమహేంద్రవరపు పండితులను తిట్టెను. ఇతడు రాజులకడకేగి అక్కడి పండితుల కంటె మొనగాడనిపించుకొని తాను రాజుల ఆస్థానములలో విద్యాధికారిగా నుండెను. "విద్యాధికారి శ్రీనాథః" అని ఒక శాసనములో తనను గురించి చెప్పుకొనెను. ఇతడు చిన్నతనమునుండియు కవిత్వము చెప్పుచుండెడివాడు.

"చిన్నారి పొన్నారి, చిరుతకూకటి నాఁడు
రచియించితి మరుత్త రాట్చరిత్ర—"

అని చెప్పుకొనుటచే చిన్నతనమున కవిత్వము చెప్పుటయేగాక గ్రంథములు కూడ వ్రాసెను.

నూనూగు మీసాల నూత్న యవ్వనమందు
శాలివాహనసప్తశతి నొడివితి
సంతరించితి నిండుజవ్వనంబునయందు
హర్షనైషధకావ్య మాంధ్రభాష
ప్రౌఢ నిర్భరవయఃపరిపాకమునఁగొని
యాడితిని భీమనాయకుని మహిమ

గీ॥ ప్రాయమింతకు మిగులఁగైవ్రాలకుండ
గాశికాఖండమను మహాగ్రంథమేను
దెనుఁగుజేసెదఁ గర్ణాట దేశకటక
పద్మవన హేళి శ్రీనాథ భట్టసుకవి."

అనెను. ఇరవై రెండేండ్ల ప్రాయమున శృంగార రసద్యోతక మగు యీ గ్రంథమును వ్రాసెను.

'నైషధమ్ విద్వదౌషధమ్' అను శ్రీహర్షుని నైషధము పేరువడ్డ కఠిన గ్రంథము. అట్టి దానిని సులభముగా ఆంధ్రీకరించెను. ఆ యాంధ్రీకరించుట అందరివలె కాదు. "ప్రతిలోనున్నంత చూచి బయ్యాన గీకెన్" అన్నట్లు చింతామణి మంత్రమున ఉద్దండ పండితుడైన శ్రీహర్షుఁడు వ్రాసిన నైషధములో కొన్ని తప్పులు చూచి వానిని సవరించుచు వ్రాసెను. అందులో రసము తక్కువగానున్నచోట ఇతడెక్కువగా వలకబోసెను. అందువలననే అతడు యిట్లు చెప్పుకొనెను— "రసము పోషించియు ఔచిత్యమాచరించియు అనౌచిత్యంబు పరిహరించియు ఈ భాషానైషధ కావ్యమాంధ్రీకరించితి" నని చెప్పుకొనెను. ఇతడు ఆంధ్రరాజులు పడిపోయిన

పిమ్మట దేశము తిరిగినట్లు కన్పడుచున్నది. పల్నాటికి వెళ్ళి పల్నాడును దూయబట్టెను.

కం॥ "జొన్నకలి జొన్నయంబలి
జొన్నన్నము జొన్నపిసరు జొన్నలె తప్పన్
సన్నన్నము సున్నసుమీ
పన్నుఁగ బల్నాటిసీమ ప్రజలందఱుకున్."

శ్రీనాథుఁడు మిక్కిలి భోగి. మరి రాజులతో సమానముగా గౌరవింపబడుచున్నవాడు రాజభోగములనుభవింపడా? కనుకనే

"కాశికా విశ్వేశు కలిసె వీరారెడ్డి
రత్నాంబరంబులే రాజులిత్తు"

రని వాపోయినాడు. విస్సనమంత్రి స్వర్గస్థుడాయెను ఇక హేమ పాత్రాన్న మెట్లు లభించునని వాయి విడిచి విలపించినాడు.

దీనివలన యితడెన్ని భోగములనుభవించెనో తెలియుచున్నది. ఇతడు స్వదేశాభిమానము కలవాడు.

సీ॥ "పరరాజ్య పరదుర్గ పరవైభవ శ్రీలఁ
గొనకొని విడనాడు కొండవీడు
పరి పంథి రాజన్య బలముల బంధించు
గురువైన యురిత్రాడు కొండవీడు
ముగురు రాజులకును, మోహంబు బుట్టించు
కొమరు మించిన జోడు కొండవీడు
చటుల విక్రమ సాహసంబొనరించు
కుటిలాత్మలకుగాడు కొండవీడు
జవనఘోటక సామంత వీర
భటనటానేక హాటక ప్రకటగంధ
సింధు రార్భట మోహన శ్రీలఁదనరు.
కూర్మినమరావతికి నీడు కొండవీడు."

అని కొండవీటిని కర్ణాటక రాజ దర్శనార్థ మరగినపుడు చెప్పెను.

డిండిమ భట్టును జయించి కనకాభిషేకమునందెను "దీనారటంకాల, దీర్ధమాడించితి, దక్షిణాధీశు ముత్యాల శాల" అని తాను చెప్పుకొనెను. నెలా రెండునెలలు సభలు చేసి వాదించి శత్రువులనోడించి పాండిత్యము చూపి ప్రతిభా విశేషమువలన కనకాభిషేకము పొందెను.

శ్రీనాథుని కవిత్వము మిక్కిలి రసవత్తరముగా నుండును, అతఁడు సీసములకు ఒక చక్కని రాచబాటను తీర్చి దిద్దినాడు. శ్రీనాథుని సీసములు హుందాగా నడుచును. నాలుగు పాదములు ఉక్కిరిబిక్కిరిగా నుండవు.

ఇతడు శృంగార ప్రియుడు. ఆ నాడు రాజులయు ప్రజలయు యభిప్రాయముల బట్టి అటనట్లు వ్రాసి యుండును. 19 వ శతాబ్దము వఱకు మనవారు శృంగార ప్రియులైనట్లు కన్పట్టుచున్నది. ఇరువది యవ శతాబ్దములో నది మారిపోయినది. ఈ దృష్టితో చూచి శ్రీనాథుని శృంగార కవిత్వము తప్పు బట్టరాదు. శ్రీనాథునకును పోతన్నకును గల సంబంధ బాంధవ్యములు కట్టు కథలే గాని నిపుణ మతితో విచారించిన అవి నిజములని తేలవు.

శ్రీనాథుఁడు పాపమెంతగ భోగమనుభవించెనో, ఎంత కీర్తి సంపాదించెనో అంత దుర్దశను గూడ ననుభవించెను. ఎంత వాడైనా ప్రారబ్ధము ననుభవింపవలసినదే. 'ప్రారబ్ధమ్ భోగతో నశ్యేత్' అని కలదు కదా! ఇతడు ఒక పొలమును కవులుకు తీసికొని దైవికముగా నది పండక పోవుటచే ప్రభువునకు శిస్తు చెల్లింపలేక కష్టాలు పడెను, వీపున బండ పెట్టించుకొనెను. చేతులకు పంకెళ్ళు వేయించుకొనెను.

సీ॥ "కవిరాజు కంఠంబు, కౌగలించెను గదా
పురవీధి నెదురెండ పొగడ దండ
ఆంధ్రనైషధ కర్త, యంఘ్రి యుగ్మంబునఁ
దగిలి యుండెను గదా. నిగళయుగము
వీర భద్రారెడ్డివిద్వాంసు ముంజేత
వియ్యమందెను గదా వెదురు గొడియ
సార్వభౌముని భుజాస్తంభ మెక్కెను గదా
నగరు వాకిట నుండు నల్ల గుండు

కృష్ణవేణమ్మ గొనిపోయె నింతఫలము
బిలబిలాక్షులు తినిపోయె తిలలు పెసలు
బొడ్డుపల్లెను గొడ్డేలి మోసపోతి
నెట్టుచెల్లింతు టంకంబు లేదునూర్లు"

అని విలపించినాడు. శ్రీనాథుడెన్నియో గ్రంథములు వ్రాసినాడు. "కాశీఖండ మయఃపిండం నైషధమ్ విద్వదౌషధమ్" అన్నట్లు ఇతడు కాశీఖండమును మంచి పాకములో వ్రాసెను.

శ్రీనాథుని నోరు అవసానదశలో కూడ ఊరుకోలేదు. "దివిజ కవివరు గుండియల్ దిగ్గురనగ అరుగుచున్నాడు శ్రీనాథు డమరపురికి" అని చెప్పినాడు. అంతటి ప్రతిభావంతుడు గావుననే కనకాభిషేకము కవిసార్వభౌమత్వము పొందెను.

★



రాజకీయాలు

శ్రీ జొన్నలగడ్డ వేంకట రాధాకృష్ణయ్య

గడిచిన 30 రోజులలోను సంభవించిన సంఘటనలలో అంతర్జాతీయంగా ముఖ్యమైనది ఒకటి, దేశీయంగా ముఖ్యమైనది ఒకటి వున్నాయి.

అంతర్జాతీయంగా ముఖ్యమైనది రష్యా "లైకా" అనే శునకంతో రెండవస్పూట్నిక్‌ను ప్రయోగించడం.

దేశీయంగా సంభవించినది ప్రకృతి విపర్యయం—వానలు వచ్చి నెల్లూరుజిల్లాలో విస్తృత ప్రాంతాలు నాశనమై పోవడం.

క్రిందటి నెల ఆఖరు వారంలో దీపావళి పేరు చెప్పి ఒంగోలులో ఒక విషాద సంఘటన జరిగింది. దీపావళి బాణసంచా ప్రేలుడు మూలంగా తొమ్మిది నిండుప్రాణాలు నష్ట పడ్డాయి. అంతకు ముందే కాన్పూర్ షెడ్‌లో శివకాశినుంచి రవాణా అయిన బాణసంచా ప్రేలుడువల్ల విపరీత నష్టం సంభవించింది. ఆ నష్టానికి కారణం బాణసంచా సరుకులు ప్రేలుడు పదార్థంపాలు ఎక్కువగా వుండడమే అని యిటీవల సాగిన దర్యాప్తులో తేలింది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవం

నవంబర్ మొదటి తేదీని ఆంధ్రప్రదేశ్ అవతరణ ప్రథమ వార్షికోత్సవం హైదరాబాద్‌లో మహావైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నీలం నంజీవరెడ్డిగారు ఒక సందేశమిస్తూ ప్రజాసౌభాగ్యానికి, దేశ సౌభాగ్యాన్ని, సాధించే నిమిత్తం అవిరళ కృషిచెయ్యడానికి సర్వ సంసిద్ధమై వున్న ప్రజా ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పడి వున్నట్లు తాను ప్రమాణీయిస్తున్నారు. వచ్చే సంవత్సరంలో భూస్వామ్య సంస్కరణ శాసనం అమలు, కృష్ణాజిల్లాలో బస్సుల జాతీయకరణ. పాఠ్యగ్రంథాల జాతీయకరణ తప్పదని ఆయన యింతకు ముందే ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ నేడు పోలీసు స్టేడియంలో జరిగిన సైనిక విన్యాసాలలో గౌరవవందనం స్వీకరించారు. రాష్ట్రమంతట పాఠశాలలు, సంస్థలు, ఈ ఉత్సవం జరుపుకొన్నాయి.

అంతర్ విశ్వవిద్యాలయ సమావేశం

నవంబర్ మొదటి తేదీని న్యూఢిల్లీలో జరిగిన అంతర్విశ్వవిద్యాలయ సమావేశాన్ని ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. చిరకాలంగా అభ్యుదయ పథంలో ఇండియా పురోగతికి నిరోధంగావున్నకులభేదాలను, పూర్వాచార పరాయణ తత్వం, సంకుచిత తత్వాలు మూసపోసుకొన్న ఉక్కు తెరను ఛేదించుకొని బయట పడవలసి వున్నదని ప్రధాని పండిట్ నెహ్రూ, యువకులు ముఖ్యంగా సాహసిక ప్రవృత్తి నలవరచుకోవలసివున్నదని ప్రెసిడెంట్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ ఉద్బోధించారు.

స్వర్ణముఖి వరదలు

నవంబర్ మూడవ తేదీ మొదలు నాలుగైదు రోజులు ధారాపాతంగా కురిసిన వర్షాల ఫలితంగా మద్రాసు గూడూరు సెక్షన్‌లో, గూడూరు, సూళ్ళూర్ పేట అక్కంపేటల మధ్య రైలు మార్గానికి గండ్లు పడ్డాయి. రైలుబద్దెలు కొట్టుకుపోయాయి. సుమారు 1000 మంది ప్రయాణీకులు సూళూరుపేట స్టేషన్‌లో, హోరవారిసత్రందగ్గిర చిక్కుబడిపోయారు.

ప్రెసిడెంట్ జియామ్‌రాక

ఇండో చైనాలోని దక్షిణ వియత్‌నామ్ ప్రెసిడెంట్ గోదిన్ జియామ్ 4 వ తేదీని న్యూఢిల్లీకి వచ్చి నాలుగు రోజులున్నారు. భక్రా—నంగల్ ప్రాజెక్టును తదితర ప్రాజెక్టులను, గ్రామపునర్నిర్మాణ కృషిని పరిశీలించారు. ప్రెసిడెంట్ ప్రసాద్‌తోను. ప్రధాని

తోను ఇండియా దక్షిణ వియత్నామ్‌ల స్నేహసంబంధాలను బలపరచడాన్ని గురించి, వాణిజ్యాన్ని గురించి ఇంకా ఉభయత్ర ప్రయోజనకరమైన యితర సమస్యలను గురించి చర్చించారు.

రష్యా సహాయంతో కొత్త పరిశ్రమలు

ఇండియాకు రష్యా 61 కోట్లరూపాయలు ఆర్థిక సహాయంచేసే ఒడంబడికపై నవంబర్ 9 వ తేదీని న్యూఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ సహాయంతో ఇండియా నాలుగు కొత్త పరిశ్రమలను స్థాపించనుంది ఒకభారి యంత్రాల నిర్మాణకర్మాగారాన్ని, బొగ్గు గనుల యంత్రాల నిర్మాణానికి ఫ్యాక్టరీని, కళ్ళద్దాల ఫ్యాక్టరీని, రెండున్నర లక్షల కిలోవాట్ల శక్తిగల ఒక థార్మికపవర్ కేంద్రాన్ని స్థాపించు కొనడానికి ఇండియాయోచిస్తున్నది.

నెహ్రూ జన్మదినోత్సవం

నవంబర్ 14 వ తేదీని భారత ప్రధాని పండిట్ నెహ్రూ 68 వ జన్మ దినోత్సవం యావద్భారత దేశంలోను జరిగింది. న్యూఢిల్లిలోని నేషనల్ స్టేడియములో లక్షమందికిపైగా బాలలు సమావేశమై 68 పావురాలను ఎగురవేశారు. చాచా నెహ్రూ జిందాబాద్ నినాదాలు భూమ్యాకాశాలు మార్మోగినవి.

కాశ్మీరు సమస్య

కాశ్మీర్ వివాదంపై పాకిస్తాన్ యిటీవల చేసిన ఫిర్యాదుపై పురస్కరించు కొని భద్రతా సంఘం తిరిగి చర్చను ప్రారంభించింది. బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా కొలంబియా, ఫిలిప్పిన్‌లు ఒక కొత్త తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మిత్రరాజ్య సమితి మధ్యవర్తిగా అయిదేళ్ళ క్రితం ఇండియాకువచ్చిన డాక్టర్ ఫ్రాంక్‌గ్రాహంను తిరిగి ఇండియాకు పంపించాలని, కాశ్మీర్‌లో సేనలు తగ్గింపజేసి ప్లెబిసైట్ నిర్వహణకు ఆయన యత్నించ గలడని పేర్కొన్నారు.

ఇండియా రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ తీర్మానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ పాకిస్థాన్ జరిపిన దురాక్రమణమాట విస్మరించి ఈ విధంగా తప్పుదారులు తొక్కడం నిప్పుతో చెరలాటమే కాగలదని తీర్మానాన్ని తాము ఒప్పుకోమని నొక్కివక్కాణించారు. తీర్మానాన్ని వీటోచేస్తామని రష్యాఅన్నది. పాకిస్తాను, దీనితో పాశ్చాత్యరాజ్యాలుకూడ కింకర్తవ్యతా విమూఢములైనాయి. ★



గడియారం

శ్రీ బి. వి. నరసింహారావు. బి. ఏ. బి. ఇడి.,

గడియారం 'టిక్కు టిక్కు'
గంటలు నిముషాలు చూపు
గడియారం టిక్కు టిక్కు :

కాలం హద్దును కొలిచే
మూలం, అంకెలజాలం॥

నీలో గడియార ముంది
నాలో గడియార ముంది
నికరమైన హెచ్చరికలు
నిత్యము మనకిచ్చేందుకు॥

జ్ఞానికి అజ్ఞానికి ఈ
జాడలెంతొ అవసరమే,
జ్ఞానివోలె మాత్రము అ
జ్ఞాని వీని గ్రహియించడు॥

ఈపాట రఘు వాళ్ళచిన్నబళ్ళో పంతులుగారు. పెద్ద తరగతి పిల్లలకు నేర్పుతుండగా విన్నాడు. తానూ కలిసి వాళ్ళతో అన్నాడు. తత్వంలాంటి ఈపాట తనకు ఎంత వరకు అర్థమయిందో కాలేదో చెప్పలేము. అసలు ఆపెద్ద తరగతి పిల్లలకు మాత్రం ఎంతవరకు అర్థమైనట్లో! ఆమాటకువస్తే బోధించే పంతులుగారికి మాత్రం?

మాటల సందర్భంలో ఒకసారి రామ్మూర్తిగారు సుందరమ్మగారితో అన్నారు "విన్నావూ? ప్రతివాడిలో గడియారం ఒకటి వుంటుంది. అది టిక్కు టిక్కుమంటూ వుంటుంది. అయితే అతడు బైటిగడియారం మీద ఆధారపడినంతగా తనలోపలి గడియారంమీద ఆధారపడడు, చిక్కు అక్కడే వస్తూంటుంది" అని.

ఆమాటలు విన్న సుందరమ్మగారు నిజమే అన్నట్లు తలవూపింది. అర్థమయ్యే తలవూపిందో, కాకే తలవూపిందో చెప్పలేము.

రఘు ప్రక్క గదిలో ఆడుకుంటున్నాడు. వాళ్ళ అమ్మా నాన్నా మాట్లాడుకునే మాటలు విన్నాడు. గడియారం పాట తరవాత, గడియారం మాట అతడిప్పుడు విన్నాడు. తన కదేమీ అర్థంకాలేదు. రామ్మూర్తిగారు ఈ మధ్యనే ఒక టిక్కు టిక్కుమనే గడియారం వాళ్ళబడి కోసం కొనితెచ్చి ఇంటిలో వుంచిన సంగతి మాత్రం రఘు ఎరుగును.

రఘు మొదటి తరగతి చదువుతున్నాడు. కోమలమైన మనసు గలవాడు, కోటి వూహలు గలవాడు.

ఒకసారి- రఘు వాళ్ళ నాన్న తనకోసం కొని తెచ్చి కథా సూచక చిత్రాలు చూసుకుంటూ, ఎన్నో వూహించుకుంటూ తనలోతాను ఎంతెనా ఆనందించుకుంటు...

అటు ఇటు పోయేవాళ్ళందరినీ పిలిచి బొమ్మలు చూపుతున్నాడు. వాళ్ళు బొమ్మలు చూస్తూంటే

'చెట్టుమీద కాకితో నక్క యేమంటోంది?
'ఎలుకలన్నీ ఆగంట చుట్టూ ఎందుకు చేరాయి?'
"ఆ కుక్క నీళ్ళల్లో ఏమి చేస్తోంది?"

అని, ఈ రకం ప్రశ్నలవర్షం కురిపిస్తున్నాడు వాళ్ళ మీద. తగిన జవాబులు చెప్పలేక వాళ్ళంతా తబ్బిబ్బవుతున్నారు.

మరొకసారి- సుందరమ్మగారు గారెలు వండుతూ వుంటే రఘు మెల్లగా ఆమె దగ్గరకు చేరి, "అమ్మా! గారెలు నూనెలో వేస్తే చుయ్ మంటాయేం?" అని అడిగాడు.

సుందరమ్మగారు ఎంత కాలంనుంచో గారెలు వండుతోందిగాని తనకెవ్వరూ ఇలాటి ప్రశ్న వేసివుండలేదు. పోనీ ; ఇలాటి ప్రశ్నకు తానెప్పుడూ సమాధానం వూహించుకునీవుండలేదు. కొడుకు అంత చక్కగా అడిగినందుకు ఆమె ఎంతో మురుసుకొని "అన్నీ చిత్రంగా అడుగుతాడమ్మా మా చిట్టిబాబు" అనుకొంది.

"బొమ్మలు చూసి కూడా ఏమీ చెప్పలేకపోయారు వాళ్ళంతా" "గారెలు నూనిలోవేస్తే ఎందుకు చుయ్ మంటాయో అమ్మ ఎరగనే ఎరగదు." అని అనుకున్నాడు రఘు. ఆ పైన తానేమనుకున్నాడో మనకు తెలియదు.

ఒకనాడు చాల చిత్రం జరిగింది.

రామ్మూర్తిగారు తెచ్చిన గడియారం వూడదీసి లోపల ఏమివుందో చూడాలన్న కోరిక రఘుకి కలిగింది. కత్తీ, చాకూ తెచ్చి ఎలాగో దాన్ని వూడిదీసి లోపల టిక్కు టిక్కు మనే యంత్రాన్ని చూశాడు. తిరిగి దాన్ని యథా ప్రకారం సర్దుదామని ప్రయత్నం చేశాడు. కాని సాధ్యపడలేదు. నాన్న వచ్చి ఏమంటారోనన్న భయంతో అతని గుండెకాయ టిక్కు టిక్కుమని కొట్టుకోసాగింది. చేసింది తప్పాయె. ఆ సంగతి తనకే తెలిసింది;

రెండుచేతులూ గుండెకాయమీదపెట్టుకొని కంగారుతో "అమ్మో! టిక్కు టిక్కుమని కొట్టుకుంటోంది లోపల! టిక్కు టిక్కుమని కొట్టుకుంటోంది ; లోపల" అంటున్నాడు.

లోపల పనిచేసు కుంటున్న అమ్మ ఆమాటలువిని "బాబూ! గడియారంజోలికి వెళ్ళకు. నాన్నగారు కోప్పడతారు" అంది.

"లేదే అమ్మా ; చాల గబగబా కొట్టు కుంటోందే; గట్టిగా కొట్టు కుంటోందే!" అని ఏడ్పు సాగించాడు.

ఏమిటోనని "అమ్మ లోపలనుంచి చప్పున వచ్చింది; సంగతంతా చూసింది. ఏమిటిరా యీపని? నాన్నగారు చూస్తే చంపుతారు." అంది.

అందుకే నాలోపల గడియారం టిక్కు టిక్కుమని కొట్టు కుంటోందే. నాన్నగారికి తెలియకుండా గడియారం వూడదీశానని, తప్పు చేశానని అది టిక్కుటిక్కుమని కొట్టు కుంటోందే." అని గోలపెట్టి ఏడవడం ప్రారంభించాడు.

అమ్మ కిదంతా అయోమయంగా వుంది. కొడుకుని కేకలెయ్యడమూ, సముదా యించడమూ తోచిందికాదు. "పాపం! కుర్ర సన్యాసి ఏదో తెలియక ముందు గడియారం విప్పి వుంటాడు. దాన్ని తిరిగి సరి చెయ్యలేక పోయాడు. చేసింది తప్పని గ్రహించి భయపడుతున్నాడు." అని జాలి పడింది ఆమె.

"ఊరుకో ; ఫరవాలేదు నాన్నగారికి చెప్పుతా. కొట్టరులే, ఏడవకు." అని వూరడిస్తుండగా రామూర్తిగారు అప్పుడే బడినుంచి వచ్చారు ఇంటికి.

"ఏమిటీ గొడవ?" అని అడిగి విషయమంతా తెలుసుకున్నారు. ఇట్టే గ్రహించారు. "చిన్న వెధవకి యిలాంటి తప్పు చేశానన్న భావన తనలో తనకు కలిగినందుకు అద్భుతమనిపించింది ఆయనగారికి. ఒక్క క్షణం పాటు నిలుచున్న చోటునే నిలబడిపోయి ఆలోచించారు.

తానొక బడి పంతులై అనేక పసి పిల్లల తత్వం బాగా తరిచి చూచిన వాడు కాబట్టి, చప్పున కుమారుణ్ణి దగ్గరకు తీసుకొని "ఫరవాలేదులే. ఏంజేస్తాం? వూరుకో. తప్పని నీలోపల గడియారమే టిక్కు టిక్కుమని చెప్పింది కదా ; ఇక ముందు ఎప్పుడూ ఇలాంటి పని చెయ్యకే?" అని రఘు భయం, బెంగ తొలగించారు రామ్మూర్తిగారు.

'ఆహా ; తన కుమారుడు ముందు ముందు ఎంత గొప్పవాడు కాగలడో' అన్న భావం అప్పుడే కలిగింది రామ్మూర్తిగారికి.

ఇక తల్లికి ఎలాంటి భావం కలిగిందో మరి ; ★

అత్తా - కోడలు

శ్రీమతి శ్యామలాదేవి

"అత్తయ్యా" అంటూ జాలిగా, బాధగా పిలిచింది కోడలు మంచంమీద పడుకొని.

కోడలివైపు ప్రశ్నార్థకంగా చూచింది. అత్తగారు.

"అత్తయ్యా! మిమ్మల్ని క్షమార్పణం వేడుకుంటున్నా, క్షమించరూ!" అని ఆవేదనగా ప్రార్థించింది కోడలు.

అత్త ప్రేమగా కోడలి తల నిమిరింది. 'ఎందుకే పిచ్చి తల్లీ యింత బాధ' అనే భావం యిమిడి వుందా చూపులో.

"ఇంకా ప్రేమగా లాలిస్తున్నారత్తయ్యా? నేను అ మహా పాపిని. మీ హృదయాన్ని అర్థం చేసుకోలేని రాక్షసిని" అని తన్ను తాను నిందించుకున్నది కోడలు.

"ఇప్పటికైనా అర్థం చేసుకొన్నావుగా, ఇంకా నిన్ను నేను నిందించుకోడం ఎందుకు" అన్నట్లు తల వూపింది అత్త.

"నాకేదో యీ యింట్లో స్వతంత్రంలేదని, మీరు నా మీద అధికారం చెలాయిస్తున్నారని, నావలె కోడంటికం పడె స్త్రీ ఈ ప్రపంచంలో వుండదని భావించాను అత్తయ్యా" అంటూ వాపోయింది కోడలు.

"ఇన్నాళ్ళకైనా అర్థం చేసుకున్నావు. అంతే చాల్లే" అన్నట్లు తృప్తిగా చూసింది అత్త కోడలివైపు.

"మీరు చేసే ప్రతీపని, మాట్లాడే ప్రతీమాట తప్పుగా అర్థంచేసుకున్నాను. మీ అబ్బాయితోకూడా చాలాసార్లు చెప్పాను. నేనింక సహించలేను. మనిద్దరం వేరుగా వుందామని ఆయనతో చాలా పోరుపెట్టాను అత్తయ్యా" అంది కోడలు.

అత్త చాల భయంగా చూసింది కోడలివైపు. తన మీద కొడుక్కి ప్రేమ పోలేదుకదా అని.

"భయపడకండి అత్తయ్యా! మీ అబ్బాయికి మీరంటే ఎంత ప్రేమ, గౌరవం, అనుకున్నారూ! నామాటలన్నీ విని, అమ్మను నీవు సరిగా అర్థం చేసుకోలేకపోతున్నావు. కొస్త శాంతంగా కూర్చుని, సహృదయంతో ఆలోచించు. అప్పుడు తెలుస్తుంది అమ్మకు నీమీద ఎంత ప్రేమవుందో, అంతేకాని పిచ్చిమాటలు మాట్లాడకు అని మందలించారు." మూలుగుతూ చెప్పింది కోడలు.

సంతోషాన్ని పట్టలేకపోయింది అత్త. కోడలిని కావలించుకొని నిజమేనా! అన్నట్లు చూసింది.

"తొందరెందుకు అత్తయ్యా? సంగతి అంతా చెప్తాను. మీ అబ్బాయి అంత చెప్పినా మనస్సు మార్చుకోలేక పోయాను. ఇంకా నాలో ద్వేషం పెచ్చుపెరిగింది. ఈ యింట్లో అంతా నా పెత్తనమే వుండాల అనుకున్నా. రాక్షసులకంటే కూడా క్రూరంగా తయారయ్యాను" అంటూ బాధపడింది కోడలు.

కోడలిని తన వడిలోకి తీసుకొంది అత్త "అయ్యో! పిచ్చితల్లీ! అయిందేదో అయిపోయింది" అన్నట్లు.

"లేదత్తయ్యా నేను పిచ్చిదాన్నికాదు. తల్లీ కొడుకుల్ని వేరుచెయ్యాలనుకున్న పాతకిని. స్వార్థాన్ని చూసుకున్న పిశాచిని అత్తయ్యా! ఆయన మాటల్నికూడా లెక్కచెయ్యకుండా, అందర్నీ బాధపెట్టాలనుకున్నాను. మిమ్మల్ని హతమారుస్తేకాని మనశ్శాంతి వుండదనుకున్నా అందుకే మీకుచేసిన ఫలహారంలో విషం కలిపాను. మాతృహత్యకు పూనుకున్న మహాపాతకిని" అంటూ కన్నీరు కార్చింది కోడలు.

"నా యీ సాహసానికి ఆశ్చర్యపోతున్నారా అత్తయ్యా? యింకా......అబ్బా......చాలా పాపం చేశాను. ...ఇరుగు పొరుగులతో మీ శీలం మంచిది కాదని చెప్పాను. దానికి ఫలితం వాళ్ళచేత చివాట్లు తిన్నాను" బావురుమంది కోడలు.

అనుమానంగా భయంగా చూసింది అత్త కోడలిని. మనోవ్యాధా. మరేమైనా తెచ్చిపెట్టుకున్న జబ్బా అని. తనను యింత అపనింద పాలుచేసిందే అనే కోపంకూడా కనపడుతున్నదా చూపుల్లో.

"కోపగించుకోవద్దు అత్తయ్యా! యింకా నరకంలో పడిపోతాను .. ఆఖరి ...దశ....మీ ప్రేమ....దృక్కులు ప్రసారించండి ... అంతే....చాలు.... అబ్బా....అందరిలో మంచి... పేరు ....తెచ్చుకున్నారు....నేనో కళంకాన్నంతా తెచ్చిపెట్టుకున్నాను....ఇప్పటికి....అర్థం చేసుకున్నా.... యింక....గౌరవం .... పొందలేను.... మీకు పెట్టాలనుకున్న విషం ... నాకే....పెట్టుకున్నాను.... నన్ను బ్రతికించకండి....ఈ పాపిష్టి ముఖాన్ని....ఎవరికీ చూపించలేను....ఒక్కసారి క్షమించాను....అనండి....అంతేచాలు అంతే....అత్తయ్యా....క్షమించరూ? .... ఇంక శలవు" అంటూ చేతులెత్తి నమస్కరించి అత్త కాళ్ళమీద పడ్డది.

అత్త ఆమెను తన ఒడిలోకి తీసుకుంది.

ఇంతేనా? ★

శ్రీమతి చిట్టూరి అన్నపూర్ణా దేవి

నిత్యమల్లెపూలు కోసుకుంటున్న ఆశాలతనుచూచి కాలేజీకి తయారైన కిశోర్ అటు యిటూ చూచాడు. తల్లి వంటయింట్లో వంట చేసికొంటూంది. నెమ్మదిగా ఆశాలతను సమీపించి "ఆశా!" అన్నాడు. పూలు కోసుకుంటున్న ఆశాలత వెనక్కు తిరిగి "ఏం" అంది.

"ఆ పూలు నాకేనా?"

"కాదు"

"మరెవరికి?"

"శివుడికి"

"అయితే నాకేనన్నమాట మరి ఆ చలువరాతిమీద కూర్చోమంటావా?"

"అంత శ్రమ ఎందుకూ?"

"మరెందుకు. పూలమాలతో నా కంఠాన్ని అలంకరించటానికి"

"తమరంత కష్టపడకండి. తిన్నగా కాలేజీకి దయ చేయండి" అంది ఆశాలత కొంటెగా.

"ఎలావేయవో నేనూ చూస్తాను" అని దారికడ్డంగా నిలబడ్డాడు.

"ఏం నీకింకా కాలేజీ సమయం కాలా?"

"అయింది"

"అయితే వెళ్ళవేం?"

"పూజ కానీ"

"ఇదిగో అత్తను పిలుస్తాను. ఆమె పూజకానిస్తుంది."

"నాకేం భయంలేదు కాని పూవులేవీ?" అంటూ లాక్కోబోయాడు. ఆమె చేయి వెనక్కు లాక్కుంది. మల్లె పందిరి తగిలి పూలన్నీ క్రిందపడిపోయాయి. ఆమె ఏడుపు ముఖంతో "నా పూలెందుకు పారబోశావ్?"

"మరి నా మెళ్ళో వేస్తానంటే ఎత్తి ఇస్తాను"

"ఎత్తితే మాత్రం ఒకసారి క్రిందపడిపోయిన పూలు పూజకు పనికివస్తాయా?" అంది కళ్ళనీళ్ళు నింపుకొని.

"అయితే నాకేం" అంటూ వెనక్కు తిరిగేటప్పటికి అక్కడే ఉన్న తల్లి కనిపించింది. తల్లినిచూచి ఏమీ ఎరగనట్లుగా ఊరుకొన్నాడు.

"కాలేజీకి టైమైతే ఇక్కడేంచేస్తున్నావురా? పూజకు కోసుకున్న పూలు ఎందుకు పారబోశావ్?"

ఇంతలో కిశోర్ నెమ్మదిగా అక్కణ్ణుంచి తప్పించుకు వెళ్ళిపోయాడు.

* * *

"బాబూ!"

"ఏవిటమ్మా?"

"ఆశ హిందీ పరీక్ష ప్యాసయిందట. ఇవి తెచ్చి ఇచ్చింది" అని ఒక ప్లేటుతో జిలేబీలు, మైసూరుపాకం పెట్టి ఇచ్చింది.

"అయితే ఆశ ఏదీ?"

"మల్లెమొగ్గలు కోసుకుందామని వెళ్ళింది. అది వస్తూంది."

వస్తున్న ఆశనుచూచి "అయితే నువు ప్యాసైనందుకు పార్టీ ఇదేనా?"

"మహా తమరు ఇంటరుప్యాసై ఏమిచ్చేరో?" అంది దెప్పుతూ.

"డాక్టర్ని అయేంత వరకు ఏమీ యివ్వ తలచుకోలేదని చెప్పానుగా?"

* * *

కిశోర్ "ఎం. బి. బి. ఎస్." ప్యాసైనాడు. గవర్నమెంటు అతనిని స్పెషలైజు చేయటానికి విదేశాలకు పంపుటకు నిశ్చయించింది. ఆ విషయం తల్లితో చెప్పాడు. ఆమె ధైర్యంతో సరేనంది. కాని అభివృద్ధిలోకి వెళ్ళుతున్న కుమారుణ్ణి చూచి ఆనందించే భాగ్యం తన భర్తకు లేకపోయిందే అని విచారించింది.

కిశోర్ వెళ్ళే సమయం సమీపించింది. తల్లి ఎన్నో విషయాలు బోధించింది. అనంతరం పక్కింటి ఆశాలత తండ్రి చంద్రుగారికి చెప్పడానికి వెళ్ళాడు. చంద్రంగారు ఆశీర్వదించి సాగ నంపారు.

* * *

"అన్నయ్యా! యిచ్చిన మాట మరచి పోతున్నావు" అంది రుక్మిణమ్మ. ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్న చంద్రం

"విషయమంతా తెలిసిన నీవే అలా అంటే ఎలా చెల్లెమ్మా?" "వాడు వస్తానన్న టైముకి రాకపోవటానికి ఏదో బలమైన కారణం ఉంటుంది." "అందుకేగా ఆరు మాసాలు ఎదురు చూచాను? కాని ఫలితం కనిపించలేదు" "కిశోర్ గుణం నీకు తెలియనిదికాదన్నయ్యా"

"ఈ కాలపు కుర్రాళ్ళ మాటకో నిజమంటూ లేదు. అందులోను మీఅబ్బాయి ఉన్నది పరదేశంలోను. గడుపుతున్నది స్వేచ్ఛాజీవితం. పోనీ అలాగే యింకా కొంత కాలం చూద్దామన్నా నా ఆరోగ్య పరిస్థితి నీకు తెలిసినదే తల్లి లేని పిల్లను. ఒక యింటిదానిని చేయకుండా నేను పోతే దాని గతేంకాను?"

"అయితే మన స్నేహము మరిచిపోయావా? ఆశాలత నీకెంతో నాకు అంతేనని నేననుకున్నట్లు నీవను కోడంలేదా?"

"ఏ మనుకొన్నా నీ కొడుకు నీ మాట విననప్పుడు నీవేంచేయగలవు? నీ ఉద్దేశ్యం మార్చుకోవడం మంచిదమ్మా."

"అయితే ఆశ వప్పుకుంటుందా అన్నయ్యా?"

"ఆమెకు చిన్నతనం వప్పుకోకపోతే ఒప్పిస్తాను."

"అంతేనా అన్నయ్యా?"

"వేరు మార్గం లేదు చెల్లెమ్మా."

"సరే! వస్తానన్నయ్యా" అని రుక్మిణమ్మ వెళ్ళిపోయింది. యివన్నీ ఆలకిస్తున్న ఆశాలత హృదయం ప్రేమించిన అబ్బాయిని వదులుకోవటమా తండ్రిమాట కాదనటమా అనే సంధిగ్దములో పడ్డది.

*　　*　　*

"అమ్మా నేను ఊళ్ళోకి అడుగుపెట్టాను ఒక మేనా ఊరుబయట కనుపించింది. ఎవరో అమ్మాయి అత్తవారింటకి వెడుతుందనుకున్నాను. ఆమె ఎవరమ్మా"

తల్లి "ఆశాలత" అంది గంభీరంగా!

కిషోర్ ఆశ్చర్యంతో తల్లి ముఖం చూచాడు.

వీలుచిక్కక ఉత్తరాలు వ్రాయలేదని అతనికి పరిశోధనలో మరి తొమ్మిది మాసాలు పట్టినట్లు ఎవరికి తెలుసు?

*　　*　　*

"డాక్టరు గారున్నారా" అడిగాడు పోలీస్ ఆఫీసర్ ఉమాకాంతం.

ఆఫీసుబోయ్ "ఉన్నారుబాబూ" అన్నాడు.

"ఏంచేస్తున్నారు?"

"ఇప్పుడే హాస్పిటల్‌కు వెళ్ళటానికి సిద్ధపడుతున్నారు"

కుర్రాడు పోలీసాఫీసర్ని గదిలోనికి తీసుకువెళ్ళి కుర్చీలో కూర్చోపెట్టాడు. డా॥ విరాగి పోలీసాఫీసరుని చూచి "నీవా ఉమాకాంత్" అన్నాడు. ఉమాకాంత్ కూడా "కిశోర్!" అని కౌగలించుకున్నాడు.

"అనుకోకుండా కలుసుకున్నాం" అన్నాడు డా॥ విరాగి.

ఉమాకాంత్ కిశోర్ చేయిపట్టుకొని ఈ పేరు మార్పేమిటి, అంతావైరాగ్యమేనా అన్నాడు.

"పేరు వింటే తెలియటంలే? చెప్పాలా సరే నాపేరుకేమొచ్చిందిలేగాని యిలాకూర్చో. నీవు పెళ్ళి చేసుకున్నావా? పిల్లలెంతమంది? ఎక్కడుంటున్నావ్? ఏం చేస్తున్నావ్?" అని ఒక్కసారి ప్రశ్నలవర్షం కురిపించాడు.

"పెండ్లి అయింది. సంతానంలేదు. కలగదు! యిక ఉద్యోగమా దుస్తులే చెపుతున్నాయ్. నివాసమూ ఈ ఊరే యిహ నీ విశేషాలు చెప్పు."

"చెప్తాగాని సంతానం కలగదని రూఢిగ చెప్పావు కారణం తెలుసుకో వచ్చా?"

"సరే అప్పుడే మొదలు పెట్టావే నీడాక్టర్ రిసెర్చి"?

"ఇంతకూ మీ ఆవిడ ఆరోగ్యం........."

"అదేనాకూ తెలీదు" వివాహమై మూడుసంవత్సరాలు అయింది ఆమె సర్వసేవలూ చేస్తుందికాని. ఒకరోజైన ఆమె చిరునవ్వును నేను చూడలేదు. ఎప్పుడూ ఏదో చేస్తూనో ఆలోచిస్తూనో ఉంటుంది. ఆమె గదిలోకిపొరపాటున ఎప్పుడైనా అడుగుపెట్టానా పెద్దపులిని చూచిన లేడివలె బెదరిపోతుంటుంది. నాకాళ్ళు వెనక్కులాగుతవి అంతే నేనిక అక్కడ నిలబడలేను వెళ్ళిపోతాను"

"ఆమె వంటరిగా ఎప్పుడైనా ఏడవడం గద్దా"

"ఆ....అదీచూచాను కొన్నిసార్లు" కారణం కూడా అడిగాను కాని ఏమీలేదని జవాబిచ్చింది.

"కేసు విచిత్రంగా ఉందే!"

"అందుకే నీపేరువిని ఇలావచ్చేను అందులోనూ మిత్రుడవే అయ్యావు ఇక నాజీవితంలో ఆనందం పొడచూపగలదని ఆశిస్తూ ఉన్నాను"

"భగవంతుడిదయ ఉంటే అలాగే"

"మరి నీవిశేషాలేవీ చెప్పలేదే నీఫామిలీ ఎక్కడ?"

"ఎక్కడాలేదు"

"ఐతే యింకా పెళ్ళిచేసుకోలేదూ ?"

"ఏం?"

"నీవు చేసుకొని ఏం ఆనందిస్తున్నావ్?"

"అదీ నిజమే" అంటూండగా ఆఫీస్‌బోయ్ కాఫీ ఫలహారము తీసుకవచ్చి టేబిలుపై ఉంచాడు,

"ఇదంతా దేనికి ఉమా"

"తినడానికి గాని, ప్రారంభించు." ఇద్దరూ ఫలహారం చేయటం ముగించారు.

ఉమాకాంత్ కిశోర్‌ని వెంట తీసికొని యింటికి వెళ్ళాడు. స్నేహితులిద్దరూ కూర్చున్నారు. ఉమాకాంత్ భార్యను కాఫీ తెమ్మని కబురు పెట్టాడు. పది నిముషాల్లో ఆమె రెండు కాఫీ కప్పులతో వచ్చి టేబిలుమీద పెట్టి వెళ్ళబోయింది. వెళ్ళిపోతున్న భార్యను పిలిచి "ఇతడు నా బాల్య స్నేహితుడు. ఇద్దరం కలిసి చదివాం" అని పరిచయంచేశాడు. ఆమె ''నమస్కార'' ంది. అతను కూడా తల పైకెత్తి నమస్కారమని అలానే ఉండిపోయాడు. అతన్ని చూచిన ఆమె కూడా నిర్జీవంగా నిలబడిపోయింది. ఇంతలో బయటనుండి ఉమాకాంత్ గార్ని సూపరెండెంటుగారు అర్జంటుగా రమ్మని కబురు చేశారు ఉమాకాంత్ "ఇప్పుడే వస్తాను కూర్చో"మని బయలుదేరాడు డా॥ విరాగి కొంతసేపటికి తెప్పరిల్లి నిలబడ్డాడు. బొంగురుపోయిన కంఠంతో అన్నాడు "ఆశా ఆనందంగా ఉండు. నా స్నేహితుని ఆనందమే నా ఆనందము. నే వస్తాను." అని నెమ్మదిగా అడుగులు వేసికొని ఇల్లు దాటి విశాల ప్రపంచంలో విలీనమైనాడు. ఆమె హృదయం "ఇంతేనా!" అని మూలిగింది.